
# సూపర్‌మేన్-IV

## ది తెలుగు మూవీ




మరో వేలు విడిచిన మార్లిన్ మన్రో మామ ప్రాణం విడిచాడు. స్టార్ట్ ఇమీడియేట్‌లీ — అసామీ.

టెలిగ్రాం చదివి నిట్టూర్చాడు బామ్మర్ది. జేబులోంచి పెన్ను తీసి "ఎక్కడ సంతకం పెట్టాలి?" అడిగాడు టెలిగ్రాం ఇచ్చినతన్ని.

"నేను టెలిగ్రాఫ్ మెసెంజర్ని కాదండీ. మీ బావగారి ఊరినించే వస్తున్నా" అన్నాడతను. బామ్మర్ది ఆశ్చర్యపోయాడు.

"మరి టెలిగ్రాం నీ చేతికెలా వచ్చింది?" అడిగాడు.

అతను అదో రకంగా నవ్వి "ఈ రోజుల్లో ప్రాణం పోకడ టెలిగ్రాం రాకడ ఎవరూ చెప్పలేరు గదండీ! అందుకని మా వూళ్ళోనే టెలిగ్రాఫ్స్ అండ్ పోస్టుమాష్టరు చేత టెలిగ్రాం తయారుచేయించి స్వయంగా పట్టుకొచ్చాను. ఇక నాకు సెలవిప్పిస్తారా?" అన్నాడతను.

"ఉండు. నీ పేరేమిటి?" అడిగాడు బామ్మర్ది.

"ఆ ... పేరెందుకు లేండి ... ఈ కథలో ముందు ముందు ఇక నేను కనిపించనుగా! ప్రస్తుతానికి టెమెకా అని పిలవండి" అన్నాడతను వినయంగా.

"టెమెకా ఏమిటి?" అడిగాడు బామ్మర్ది.

"పై పేరాలో నా ఫస్టు డైలాగులో 'టెలిగ్రాఫ్ మెసెంజర్ని కాదు' అన్నాను గదండీ! ఆ మాటలు ఎబ్రీవియేషన్‌లో టెమెకా అవుతుందండీ" అన్నాడతను.

"సరేలే ... నువ్వు వూరికేనా?" అడిగాడు బామ్మర్ది.

ఇద్దరూ బయటికొచ్చి నడుస్తున్నారు.

"ఎయిట్ ఫార్టీకి ట్రైనుంది. తొందరగా వెడితే అందుకోగలం" అన్నాడు టెమెకా.

"ఊహూ. ట్రైన్‌లో వద్దు" చెప్పాడు బామ్మర్ది.

"పోనీ ప్రతీ అరగంటకీ ఆర్టీసీ బస్సుంది. అందులో పోదామంటారా?" అడిగాడు టెమెకా.

"బస్సులోనా?" అతని వైపు విచిత్రంగా చూశాడు బామ్మర్ది.

"ఏ కాలం వాడివయ్యా నువ్వు? ఇంకా ట్రైనూ, బస్సూ, టాక్సీ అంటావు?" అని మార్కెట్ ఏరియా దగ్గరకు వచ్చి "వెంకన్నా!" అని పిలిచాడు. పరుగున వచ్చి నిల్చున్నాడు వెంకన్న.

'ఓహో ... అయ్యగారికి సొంత హెలికాప్టరుంది కాబోసు. ఈ వెంకన్న హెలికాప్టర్ల స్టాండుకి యూనియన్ లీడర్లాగున్నాడు'' అనుకున్నాడు టెమెకా.

"మా బావగారి వూరెళ్ళాలిరా ... ఈ మనిషి పాతకాలం వాడిలాగున్నాడు ..." అని నవ్వి, "సర్లే ఓ అరగంటలో రెడీగా వుండు. ఈ లోపల మేం కాఫీ తాగొస్తాము" అన్నాడు బామ్మర్ది.

వెంకన్న వినయంగా "పావుగంటలో రెడీ అయిపోతుంది బాబూ" అన్నాడు.

హోటల్లో కాఫీ తాగుతూ "ఎలా పోయాడటాయనా?" అడిగాడు బామ్మర్ది.

"టెలిగ్రాంలో అంతకంటె వివరాలేమీ లేవుగదండీ" అన్నాడు టెమెకా గుంభనగా.

"సర్లేవయ్యా! ఆ ఊరివాడివేగా! నీకు తెలిస్తే చెప్పు" అన్నాడు బామ్మర్ది.

"మీకు తెలుసుగదండీ, ఆయనకి మార్లిన్ మన్రో అంటే ఎంత ప్రాణమో! అప్పటికి నేనింకా చిన్నవాణ్ణనుకోండి! ఆ రోజుల్లో ఆయన ఆవిడగారికి రోజుకో ఉత్తరం రాయడం, ఆమెనే ఆరాధించడం చేసేవారట. పెళ్ళి చేసుకుంటే మార్లిన్ మన్రోనే చేసుకుంటానని చెప్పేవారట ..." టెమెకా చెప్తున్నాడు.

బామ్మర్ది ఆయన్ని గురించి తల్చుకుని బాధపడ్డాడు. నిజమే ... ఆ రోజుల్లో ఆయన్ని గిట్టనివాళ్ళు 'మార్లిన్ మన్రో పిచ్చాడు' అనే వాళ్ళు. అర్థం చేసుకున్న వాళ్ళు - 'ఆమె మన
కులం కాదు గదా! వర్ణ సంకరం జరిగితే ఎలా?" అని మందలించేవారు. ఆయన నిధ నమ్మగారు మాత్రం — "ఆ ... ఈ రోజుల్లో వర్ణాలూ సంకరాలూ ఏమిటి? మా మార్లినమ్మ కాపరానికి వస్తే ఇంటి పనుల్లో నాకు చేదోడు వాదోడుగా వుంటుంది" అని మురిసిపోయేది. అయితే వంట జోలికి మాత్రం రానియ్యనని ఖచ్చితంగా చెప్పేది.

ఈయన రాసిన వందలాది వుత్తరాలకు ఒక రోజుమాత్రం హాలీవుడ్ నుంచి ఆమె సెక్రటరీ రాసిన ఫార్మల్ లెటర్ వచ్చింది. అది చూసుకుని ఆ మానవుడు పొందిన ఆనందం ఇంతా అంతా కాదు. శుభలేఖలు పట్టుకున్నట్టు దానికి నకలురాసి ఊళ్ళో ప్రతీ గడపకీ వెళ్ళి "నాకూ మార్లిన్ మన్రోకీ సగం పెళ్ళి నిశ్చయమైపోయింది" అని చెప్పాడు. ఒకళ్ళిద్దరు అమాయకంగా ఎలా? అని అడిగారు. "ఏముంది? ఇన్నాళ్ళు బట్టీ నేను పోరాడీ పంతం పట్టీ మా వాళ్ళనందర్నీ ఒప్పించగలిగాను. నాకూ, నా వాళ్ళందరికీ ఈ సమ్మంధం ఇష్టమే. ఇహ పెళ్ళి కూతురూ, ఆమె తరపు వాళ్ళూ





ఒప్పుకోవడమే ఆలస్యం'' అని చెప్పాడు.

ఆయన తండ్రి, కొడుకు గంతులు చూసి, పైకి మాత్రం గంభీరంగా -"వాళ్లే సంబడం. ఎప్పుడు తాంబూలాలు పుచ్చు కోవడమో ఓ కార్డు ముక్క రాసి పడెయ్యా లని తోచదు వాళ్ళకి ... ఏమేవ్! నేనలా సిద్ధాంతి గారింటిదాకా వెళ్ళొస్తా'' అని అరుగు మీద నుంచే లేచి కండువా భుజా నేసుకుని బయల్దేరడం కూడా తనకి గుర్తుంది.

''ఆడపడుచు కట్నాల్లో ఒక్క వెండి పళ్ళెం తగ్గినా వూరు కునేది లేదురోయ్'' అని విధవప్పగారు హెచ్చరించింది తమ్ముణ్ణి. తర్వాత కొద్ది రోజులకే మార్లిన్ మన్రో పోవడం, ఇక్కడ ఇంటిల్లిపాదీ శోకాలు పెట్టడం జరిగింది. ఆయన మాత్రం ఏడవ లేదు. చాలా నిగ్రహంతో వ్యవహరించాడు. కానీ తర్వాత పెళ్ళే చేసుకోలేదు ... బామ్మర్ది ఆలోచనల్లోంచి తేరుకున్నాడు.

''... అదండీ విషయం''! ఆయన పోతూ పోతూ మీ బావగారైన శ్రీ ఆసామీ గారి దగ్గర మాట తీసుకుని మరీ పోయారట. ఏ విషయంలో మాట తీసుకున్నారో నాకు సరిగ్గా తెలీదు. అందుకే మిమ్మల్ని వున్న పళంగా బయల్దేరమని టెలిగ్రాం ఇచ్చారు ఆసామీగారు'' చెప్పాడు టెమెకా.

బిల్లు చెల్లించి బయటకు వచ్చేసరికి ఎడ్ల బండి మీద వెంకన్న సిద్ధంగా వున్నాడు.

''ఊ ... ఎక్కెక్కు ...'' బామ్మర్ది తొందరపెట్టాడు.

''ఇదా! దీని మీద మనం వంద మైళ్ళు ప్రయాణం చెయ్యాల్నా?'' అని నోరు తెరి చాడు టెమెకా.

''ప్రాణాలతో క్షేమంగా చేరాలంటే ఇదే బెస్టు. ఫిష్ ప్లేట్లు వున్నాయో ఊడాయో అన్న బెడద వుండదు. చక్కగా రోడ్డు మీద పరుగెడుతుంది. బండిలో ప్రేలుడు పదా ర్థాలూ, భాస్వరాలూ వుండవు. యాక్సి డెంట్లు కావు. రైళ్ళ కంటే ముందే చేరతాం. ఇక చాలా? ఎక్కు'' అని ఎక్కి కూర్చు న్నాడు బామ్మర్ది.

''హెలికాప్టరో, విమానమో అనుకున్నాను''

అని గొణుక్కుంటూ ఎక్కి కూర్చున్నాడు టెమెకా.

ఛఁ అని అదిలించాడు వెంకన్న. బండి మువ్వలు శబ్దం చేస్తూ పరుగు పెట్టింది.

* * *

''అది బావా విషయం. మన్రోమామ పోతూ పోతూ తన పేర వున్న వందెకరాలూ నాకప్పచెప్పి ఎలాగైనా సరే హాలీవుడ్ స్టార్స్‌తో సినిమా తీసి, తనకీ మార్లిన్ మన్రోకి జమిలిగా అంకితం ఇమ్మని చెప్పాడు. నేను కాదనలేక పోయాను'' అన్నాడు ఆసామి.

''నువ్వు మాటిచ్చావు సరే బావా! కానీ మన తెలుగు సినిమాల్తీసే వాళ్ళే కాల్షీట్లు దొరక్క నానా అవస్థలూ పడుతున్నారు. ఇక ఏకంగా హాలీవుడ్ స్టార్స్ కాల్షీట్లు మనకి దొరుకుతాయా?'' అన్నాడు బామ్మర్ది.

''ఏ ఇంట్లో ఏ పెళ్ళాం నీమాట వినక పోవచ్చు. ఏ పిల్లలు నిన్ను ఎగర్తించొచ్చు. అదే నువ్వు రాజధాని వెడితే నిన్నెంతమంది పెద్దోళ్ళు గౌరవించి పనులు చేసి పెట్టడం లేదు? ఉదాహరణకి చెప్తున్నాను. మన తెలుగు సినిమాల్లో సెకండు హీరో కాల్షీట్లు కావాలంటే సంవత్సరం- పట్టుద్ది. అదే అమితాబ్బచ్చా కాల్షీట్లు కావాలంటే సెకండు కూడా పట్టదు. మన తెలుగాళ్ళ సినిమా అంటే ఆళ్ళకంత గురి. నిలువెత్తు సొమ్ము ఇస్తాం - నెలలో తీసి పారేస్తాం. ఇంకా మన తెలుగోళ్ళ ఫేము హాలీవుడ్ దాకా పాకి వుండ దంటావా?'' అన్నాడు ఆసామీ.

''సరే బావా! నీ అంతట నువ్వు రిస్కు తీసుకుంటానంటే ఒద్దనే వాణ్ణేమో గానీ, నువ్వు మాటిచ్చావు గదా! నువ్వుమాట తప్పావంటే . చుట్టుపక్కల పది జిల్లాలలో అంతా ముక్కున వేలేసుకుంటారు. నీ ప్రిస్టేజి కాపాడడం నా ధర్మం. వారం రోజుల్లో మన ప్రయాణం'' చెప్పాడు బామ్మర్ది.

ఆసామీ ఆనందంతో బామ్మర్దిని కౌగి లించుకున్నాడు.

* * *

బొంబేలో విమానం బయల్దేరటానికి ఇంకా రెండు గంటలు టైముంది. బామ్మర్దిని తీసుకుని బజారుకి బయల్దేరాడు ఆసామి.

ఒక గొడుగుల షాపు దగ్గర ఆగాడు. షాపు వాడు ఇద్దర్నీ సాదరంగా ఆహ్వానించాడు.

''చెప్పండి సార్? ఎన్ని గొడుగులు కావాలి?'' అని లోపల కుర్రాడితో— ''ఒరేయ్! మన ఆంధ్రా పొలిటీషియన్లొ చ్చారు. వీరెండని, ఫెళ్ళున కాసే ఎండని, మట్టుచాటు ఎండని అన్ని రకాలూ - ఏ ఎండకాగొడుగు చొప్పున పట్రా'' అని అరి చాడు.

''నువ్వు తెలుగు వాడివా?'' అడిగాడు ఆసామి.

''అవున్సార్ పదేళ్ళయింది ఇక్కడ షాపు పెట్టి'' అన్నాడతను వినయంగా.

''చూడు బాబూ! మేం రాజకీయ నాయకులం కాదు.

మా క్కావల్సింది ఈ గొడుగులు కాదు. విమానం లోంచి దూకడానికి పనికి వచ్చే గొడుగులు చూపించు'' అన్నాడు ఆసామీ

''పారాచూట్లా! అవెందుకు బావా మనకి?'' అడిగాడు బామ్మర్ది.

''ఏ విమానంలో ఏ బాంబుందో ఎవరు చెప్పగలరు బావా!'' అన్నాడు ఆసామీ.

''అయినా అంత దూకాల్సిన పరిస్థితొస్తే ఆళ్ళే ఇస్తారు బావా'' అన్నాడు బామ్మర్ది.

''ఆళ్ళెవరి గొడుగులో మనం ఎందుకు వేసుకుంటాం బావా! ఎవరి గొడుగులు. ఆళ్ళుంచుకుంటేనే మర్యాద'' అన్నాడు ఆసామీ.

''సారీ సార్! మా దగ్గర పారాచూట్లు దొరకవు. అయినా విమానాల చరిత్రలో అటో ఇటో తేలిపోవడమే గానీ, ఏ ఒక్క ప్రయాణీకుడూ తిరిగ్గా పారాష్యూట్ తగి లించుకుని విమానం లోంచి దూకి బతికి బయటపడ్డ దాఖలాలు లేవు'' అన్నాడు షాపు

ప్రసన్నకుమార్ సర్రాజు

వాడు.

ఆసామీ నిరుత్సాహంగా వెనక్కి తిరిగాడు. బామ్మర్ది ఆసామీకి ధైర్యం చెప్పాడు.

విమానం ఎక్కారు. కాస్సేపయ్యాక ఎయిర్ హోస్టెస్ గొంతు మధురంగా వినిపించింది. ప్రయాణీకులందరికీ గుడ్‌విషెస్ చెప్పి సేఫ్టీ బెల్టులు బిగించుకోమని కోరింది.

అందరూ బెల్టులు బిగించుకున్నారు.

ఒక నిముషం తర్వాత మళ్ళీ ఎనౌన్స్‌మెంట్ వినిపించింది విమానం బయల్దేరబోతోంది" అని.

వెంటనే కాక్‌పిట్‌లో పైలట్, కో పైలట్, ఇద్దరు సర్వర్లూ, ముగ్గురు ఎయిర్ హోస్టెస్‌లూ అంతా మైకు దగ్గర నిల్చుని - "అంతా గోవిందా కొట్టండి, గోవిందా ... గోవిందా ..." అని అరిచారు.

ప్రయాణీకులంతా కూడా 'గోవిందా - గోవిందా" అని ముక్త కంఠంతో అరిచారు.

ఆసామీ, బామ్మర్ది మొహామొహాలు చూసుకున్నారు.

"ఈ మధ్యే ఈ కొత్త సిస్టమ్ ప్రవేశపెట్టినట్లున్నారు..." గొణిగాడు బామ్మర్ది.

విమానం బయలుదేరింది.

"... బావా! ఈ విమానం మధ్యలో చెడిపోతే?" భయం భయంగా అడిగాడు ఆసామీ.

వెనక నుంచి ఒక తెలుగు కంఠం వినిపించింది — "దిగి తొయ్యమనరులెండి."

ఇద్దరూ వెనక్కి తిరిగి చూశారు. ఓ యాభై ఏళ్ళాయన వున్నాడు వెనక సీటులో. తన జోక్‌కి తనే పెద్దగా నవ్వుకుంటున్నాడు.

"మీరు..." అన్నాడు ఆసామీ.

"అయామ్ దానారావ్ ఫ్రం హాలీవుడ్" అన్నాడాయన చిరునవ్వుతో.

"హాలీవుడ్డా! అక్కడ మీరేం చేస్తుంటారు సార్?" ఆసామీ ఆశ్చర్యంగా అడిగాడు.

"సినిమాలు దర్శకత్వం చేస్తుంటాను" అన్నాడాయన.

"అయితే మా సినిమా..." అంటూంటే ఆసామీ కాలు తొక్కాడు బామ్మర్ది అప్పుడే తొందరపడి మాటివ్వొద్దని.

వెంటనే ఆసామీ మాట మార్చి "మీరు తెలుగువారిలా వున్నారు. మరి హాలీవుడ్‌లో..." అంటూండగా —

" 'ఏం? ' ఇందుగలడందులేడని సందేహము వలదు' అన్న పద్యం తెలుగువాడి గురించే. హిరణ్యకశిపుడు నరసింహమూర్తి వున్న స్తంభం పగలగొట్టే ముందు ఇంకో స్తంభం కూడా పగలగొట్టాడుట. అందులోంచి ఓ తెలుగువాడు బయటికొచ్చి థాంక్స్ చెప్పి తన్దారిన తను పోయాడట. అఫ్‌కోర్స్ ఈ విషయం ఏ పురాణాల్లోనూ లేకుండా జాగ్రత్తపడ్డారు కవులు. మన తెలుగువాడంటే జెలసీతో ఆ కాలం నుంచే అణగ్రదొక్కడం మొదలయింది. అంతెందుకు? అమెరికా వాళ్ళింకా కనుక్కోలేదుగానీ అంగారక గ్రహం మీద ఇప్పటికే ఓ తెలుగూ ఫ్యామిలీ అయినా వుండి వుంటుందని నా నమ్మకం" అన్నాడాయన.

"...సరేగానండీ! మీరు హాలీవుడ్‌లో ఏమేం పిక్చర్లు డైరెక్ట్ చేశారు?" అడిగాడు ఆసామీ.

"ఇక్కడ హిట్టయిన తెలుగు పిక్చర్లే వాళ్ళ కాస్టింగ్‌తో అక్కడ తీస్తున్నాను. అవన్నీ బాగా పోతున్నాయి. ఇంకా పౌరాణికాలు కూడా బాగా సక్సెసవుతున్నాయి. "శ్రీ ఏసు మహాత్మ్యం", "కన్య-బిడ్డ"నే తీసినవే. బాగా పోయాయి."

"టెన్ కమాండ్‌మెంట్స్ పౌరాణికమే గదా! అది చాలా బాగా ఆడినట్టుంది. అటువంటి పిక్చరు మళ్ళీ రాలేదు" అన్నాడు బామ్మర్ది.

"అవును. అది తీసి దాదాపు ముప్పై ఏళ్ళయింది. ఈ తరం వాళ్ళ కోసం నేను 'ది ఫైవ్ కమాండ్‌మెంట్స్' తీస్తున్నాను" అన్నాడు.

"ఫైవ్ కమాండ్‌మెంట్సేమిటి?" నివ్వెరపోయి అడిగాడు బామ్మర్ది.

"మాది బడ్జెట్ చిత్రం. టెన్ కమాండ్‌మెంట్స్ తియ్యాలంటే ఆ రోజుల్లోనే చాలా ఖర్చయింది.అయిదుతో సరిపుచ్చుకుందామన్నారు మా నిర్మాతలు" అన్నాడాయన.

ఫ్లైట్ దిగే ముందర దానారావు తన విజిటింగ్ కార్డిచ్చి ఫలానా స్టూడియోలో వుంటాను, తీరిక దొరికితే వచ్చి కలవమని చెప్పాడు.

ఆసామీ, బామ్మర్ది విమానం దిగి బయటకి రాగానే పరుగు పరుగున వచ్చి సూట్‌కేసులు అందుకున్నారు టాక్సీ డ్రైవర్లు. "వాంగో సార్? మొదల్ ఎంగె పోణం? స్టూడియో సాకణమా?" అంటూ చనువుగా సూట్‌కేస్‌లు టాక్సీల్లో పెట్టారు.

ఆసామీకి అనుమానం వచ్చింది - "బావా! బొంబాయిలో విమానం టిక్కెట్టు ఏ వూరికి కొన్నావు? హాలీవుడ్‌కా, మద్రాస్‌కా?" అడిగాడు. బామ్మర్ది కూడా అయోమయంగా "హాలీవుడ్‌కేనే!" అన్నాడు.

"అయితే మరి ఇక్కడంతా అరవం మాట్లాడుతున్నారేమిటి? విమానం దారి తప్పి చుట్టూ తిరిగి మద్రాసుకి చేరుకుందేమో..." అంటున్న ఆసామీతో — అప్పటికే మిగతా డ్రైవర్లతో గొడవ పడి గెలిచి సూట్‌కేస్‌లు తన టాక్సీలో సర్దుకున్న ఒక టాక్సీ డ్రైవర్ గారపళ్ళు బైటపెట్టి నవ్వుతూ — "ఇల్లె సార్! ఇది హాలీవుడ్ దానే! నాన్‌వంది ఇంగె సెటిల్ ఆయిడ్సి రొంబనాళ్ళాయిచ్చి. ఇంగె నిరియ తమిళ్ కార్, తెలుంగు కార్ ఇరికి సార్" అన్నాడు.

ఇద్దరూ టాక్సీ ఎక్కి కూర్చున్నాక "ఇంగె నల్ల మద్రాస్ లాడ్జ్ ఇరికిది సార్. నమ్మ ఫుడ్‌దా. అంగె పోలామా?" అడిగాడు. ఇద్దరూ తలూపారు.


దారి పొడుగునా మద్రాసు వాతావరణమే కనిపించింది. లైటు స్తంభాలకు సున్నం నరకలూ, అక్కడక్కడా డ్రైనేజి కంపూ...

హోటల్‌లో రూమ్ తీసుకుని స్నానం అదీ కానిచ్చి, టిఫిన్ చేసి మళ్ళీ అదే టాక్సీలో దానారావ్ చెప్పిన స్టూడియోకి వెళ్ళారు. గేటు దగ్గరున్న వాచ్‌మన్ వీళ్ళని లోపలికి పంపలా. టాక్సీవాడు గొరవగా వాడిని అసింటా తీసికెళ్ళి "రొనాల్డ్ రీగన్‌కి మొదట సినిమాల్లో అవకాశం ఇచ్చింది వీళ్ళే" అని చెప్పాడు. వాడు ససేమిరా అన్నాడు. చివరికి ఓ పది డాలర్లు కొడితే లోపలికి వదిలాడు.


లోపల నాలుగైదు షూటింగ్‌లు జరుగుతున్నై- రెండు తెలుగు పిక్చర్లు, ఒక తమిళ్, ఒక హిందీ, ఒక ఇంగ్లీష్ పిక్చరు.

తెలుగు పిక్చర్ల షూటింగ్‌లలో దాదాపు అంతా తెలిసిన తెలుగు యాక్టర్లే వున్నారు. తెలుగు, తమిళ భాషలు గోల గోలగా వినిపిస్తున్నయ్యక్కడ. ఇంగ్లీషు పిక్చరు షూటింగ్‌లో మాత్రం సైలెంటుగా పనులు చేసుకుపోతున్నారు. ఇంగ్లీషు యాక్టర్లు ఓ మూల కుర్చీల్లో బిక్కుబిక్కుమంటూ కూర్చుని వున్నారు.

మళ్ళీ తెలుగు షూటింగ్ దగ్గర




కోకిలమ్మ చేసికొన్న పుణ్యంబేమి?
కాకి చేసుకొన్న కర్మమేమి?
మధుర భాషణమున మర్యాద ప్రాప్తించు
-కరుణశ్రీ



కొన్నారు. అప్పుడే షాటు ఓకే చేసి వచ్చిన దానారావ్ (ఫం హాలీవుడ్ వీళ్ళని గుర్తు పట్టి ఆహ్వానించాడు.

ముగ్గురూ కూర్చున్నాక "ఇప్పుడు చెప్పండి. ఇంత దూరం ఎందుకు వచ్చారు? చల్ల కోసమేనా?" అని (ప్రొడక్షన్ బాయ్‌ని పిలిచి రెండు గ్లాసులు మజ్జిగ తెమ్మని చెప్పాడు.

"అబ్బే మజ్జిగ కోసం రాలేదండీ" అన్నాడు బామ్మర్ది.

"మరి మీ బావగారి చేతుల్లో ఏమి టది? ముంతే గదా!" అన్నాడు.

అప్పటివరకూ చేతులు వెనకాల పెట్టుకు కూర్చున్న ఆసామీ చేతులు ముందుకు సాచాడు. అతని చేతుల్లో చిన్న సైజు ముంత వుంది.

"ఇదెప్పుడు కొన్నావు బావా?" అడిగాడు బామ్మర్ది ఆశ్చర్యంతో.

దానారావు చిరునవ్వుతో "ఎప్పుడు కొంటేనేంలే... చెప్పండి - హాలీవుడ్‌లో పిక్చర్ తియ్యాలనుకుంటున్నారా? యాక్టర్ల కాల్షీట్లు కావాలా?" అని అడిగాడు.

ఆసామీ, బామ్మర్ది కళ్ళతోనే మాట్లాడుకుని ఇతనికి చెప్పెయ్యాలని నిర్ణయించుకుని క్లుప్తంగా "అవును" అన్నారు.

"మీరు హాలీవుడ్‌లోనే పిక్చర్లు తీయాలంటే మన తెలుగు యాక్టర్లంతా ఇక్కడే వున్నారు. (శ్రీదేవి, గయ(ప్రద, మయసుధ మొదలగు హీరోయిన్ల కాల్‌షీట్లు ఇప్పుడే ఇప్పించగలను. డైరెక్షన్ దానారావ్ (ఫం హాలీవుడ్" అన్నాడు.

"అబ్బే! మన తెలుగాళ్ళతో తియ్యాలంటే అక్కడే తీయొచ్చుగదండీ! మనకి హాలీవుడ్ యాక్టర్ల కాల్‌షీట్లు కావాలి" అన్నాడు ఆసామీ.

ఆయన భళ్ళున నవ్వాడు. "మన తెలుగు యాక్టర్లు మ(దాసులోను, హైదరాబాద్‌లోనూ ఎక్కడున్నారయ్యా! అంతా ఇక్కడే షూటింగుల్లో పాల్గొంటు న్నారు. ఇంకో సంగతి. ఇక్కడ హాలీవుడ్ యాక్టర్లంతా కూడా తెలుగు సినిమాల్లో నటించడానికి అటెళ్ళిపోయారు. ఆళ్ళందరికీ ఆం(ధా నచ్చిందట. అక్కడే ఆవకాయ అన్నం తింటూ తెలుగు సినిమా డ్యూయెట్లకి స్టెప్పు లేసుకుంటూ నటిం చేస్తున్నారు. చాలామంది కోనసీమలోనూ, కృష్ణా జిల్లాలోనూ ఇళ్ళు కట్టుకుని సెటిలై పోయారని విన్నాను" అన్నాడు. ఇంతలో షాటుకి కబురొస్తే లేచి ఫ్లోర్‌లోకి వెళ్ళాడు.

ఆసామీ దిగులుగా బామ్మర్ది వైపు చూశాడు. వీళ్ళ సంభాషణ అంతా వింటున్న ఓ (ప్రొడక్షన్-మేనేజర్‌కి జాలేసింది వీళ్ళ మీద.

"చూడండి! మీరు సినిమా ప(త్రికలు చదవడం మానేసి చాలా కాలం అయిందనుకుంటాను. ఇక్కడి హాలీవుడ్ యాక్టర్లందరూ మన (ప్రాంతాలలో వున్న మాట నిజమేగానీ ఎవరెవరు ఎక్కడు వున్నారో పట్టుకోవడం కష్టం. పైగా అంతా పేర్లు కూడా మార్చేసుకున్నారు. ఉదాహరణకి — క్లింట్ వెంకట ఈస్ట్‌వుడ్ తిరుపతి (ప్రాంతాల్లో వున్నాడట. ఛార్లెస్ అప్పల (బాన్‌సన్ రౌడీ మూ, పన్నెండు గుళ్ళ తుపాకీ లాంటి పిక్చర్లలో నటిస్తూ ఎక్కడ వున్నాడో తెలీదు. అలాగే ఆంథోనీ నాగక్విన్ పెదకాకాని (ప్రాంతాల్లో సెటిలైనట్లు నాకు సమాచారం అందింది. ఇంకా (బూక్ లక్ష్మి షీల్డు..."

ఆసామీ చిరాగ్గా అన్నాడు "సూపర్ స్టార్లతో సూపర్‌గా సినిమా తీద్దామని వస్తే ఇదెక్కడి గోలయ్యా! పద బావా! సినిమా లేదూ చట్టుబండలూ లేదు - వెళ్ళిపోదాం" అన్నాడు.

"ఆగండి! మీరు సూపర్ అంటే జ్ఞాపకం వచ్చింది. సూపర్ మాన్‌తో పిక్చర్ తియ్యండి. ఆబాలగోపాలమూ చూస్తారు" అన్నాడు (ప్రొడక్షన్ మేనేజర్.

"బాలగోపాలం ఎవరు? సూపర్‌మాన్ పియ్యేనా?" అడిగాడు ఆసామీ.

"జోక్ కాదు సార్! నిజమే. సూపర్‌మేన్ మీద మూడు ఎపిసోడ్లూ తీసేశాక ఇప్పుడు పాపం అతను ఖాళీగానే వున్నాడు" అని అప్పటికప్పుడు సూపర్‌మాన్ ఇంటికి తీసుకెళ్ళాడు వాళ్ళని.

సూపర్‌మాన్ ఇల్లు ఖాళీ చేసి ఫర్నిచరూ అంతా అమ్మేసి వెళ్ళిపోయాడని పక్కింటివాళ్ళు చెప్పారు.

"ఇప్పుడెక్కడున్నాడో తెలుసా?" అడిగాడు (ప్రొడక్షన్ మేనేజర్.

"మాకు తెలీదు. వుండండి... సూపర్‌మేన్ ఇంట్లో పనిచేసిన పనిమనిషి మా ఇంట్లోనే పని చేస్తోంది" అని ఆమెను పిలిచి అడిగారు.

అప్పుడే అంట్లు తోమి తడి చేతులు గౌనుకి తుడుచుకుంటూ వచ్చింది పనిమనిషి.

ఆమె చెప్పింది "సూపర్‌మాన్ అయ్యగారు పాపం ఆమధ్య సినిమాలు లేక చాలా కష్టాలు పడ్డారండీ. ఇప్పుడు ఇండియాలో వుంటున్నారు" అంది ముంజేతితో ముంగురులు వెనక్కి తోసుకుంటూ.

"అ(డసు తెలుసా?" అని ఆ(తంగా. అడిగారు.

"ఉండండి" అని మళ్ళీ లోపలికి వెళ్ళి చిన్న చీటీ ముక్క తెచ్చి ఇచ్చింది.

"తనకేమైనా ఉత్తరాలుగానీ, తన కోసం (ప్రొడ్యూసర్లెవరైనా వస్తే ఈ అ(డసుకి పంపించమని చెప్పారు" అంది.

అందులో — సూపర్‌మేన్, కేరాఫ్ జగ్గయ్యపేట బస్టాండు, ఆం(ధ(ప్రదేశ్, ఇండియా — అని వుంది.

'కోదాడ... సూర్యాపేట, కోదాడ... సూర్యాపేట' అని గొంతు చించుకొని ఓ కు(రాడు అరుస్తున్నాడు.

ఇద్దరూ అతని దగ్గరకు వెళ్ళారు.

"రండిసార్! బస్సు ఛార్జిమీద రెండు రూపాయిలే ఎక్కువ" అన్నాడా కు(రాడు.

"ఏదేమిటి? టూరిస్టు టాక్సీయా?" అడిగాడు ఆసామి.

"కాద్సార్... సూపర్‌మేన్ షటిల్ సర్వీస్" అని సమాధానం చెప్పి మళ్ళీ అరుస్తున్నాడు..." కోదాడ... సూర్యాపేట...?

"సూడుబాబూ! సూపర్‌మేన్ ఎక్కడున్నాడో తెలుసా నీకు?" అడిగాడు ఆసామీ.

వాడు ఏ మా(త్రం ఇంటరెస్ట్ లేనట్టు ఔట్ గేటు వేపు చెయ్యి పెట్టి చూపించి మళ్ళీ అరవసాగాడు.

అక్కడ ఓ టీ బడ్డీ వద్ద స్టూలు మీద కూర్చుని టీ తాగుతున్నాడు సూపర్‌మేన్. ఇద్దరూ అక్కడికెళ్ళి "సూపర్‌మేన్ గారూ" అని పిలిచారు.

టీ తాగుతున్న వాడు ఉలిక్కిపడి పెద్దగా అరిచాడు "కోదాడ- కోదాడ" అని.

బామ్మర్ది అతని చెయ్యి పట్టుకుని "మేం పాసింజర్లం కాదు, (ప్రొడ్యూసర్లం. మీ కోసం హాలీవుడ్ వెళ్ళి వచ్చాం. మీతో మాట్లాడాలి" అన్నాడు.

సూపర్‌మాన్ వెంటనే సర్దుకుని ఆశ్చర్యంతో "రండి" అని ఆసింటా చింత చెట్టు దగ్గరికి తీసికెళ్ళాడు.

(మిగతా వచ్చే వారం)

మనకు రెండు చెవులు, ఒక నోరు వుండటంలో ఆంతర్యం మనం మాట్లాడడం తగ్గించి, వినడం యెక్కువ చేయాలని

-జీన్